నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 348 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 7 శుక్రవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ పరీక్ష

● కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి, 6,నగరనిజం :అరోరా పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ లో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎం.బి.ఎ విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి ఎం.బి.ఎ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన వారికి ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు అరోరా పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు. ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన కుర్వ సాయి తేజ,మన్నురి అరవింద్,నాయుడు నాగతేజను ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జీవితం లో ఉన్నతా శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు అరోరా పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ ఎం.బి.ఎ విభాగాధిపతి బూరుగు సంతోష్ కుమార్ మాట్లాడుతూ... ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్లు విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నోవిజయాలుజిసాధించవచ్చన్నారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు లయ, జమీల్, రమ్య మరియు అరోరా పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 33 మంది లబ్దిదారుల వద్దకు చెక్కుల పంపిణి. చేసిన ఎమ్మెల్యే వీర్రపల్లి శంకర్, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందిగామ మండలానికి సంబదించిన 33 మంది లబ్ధిదారులకు రూ. 33,03,828 లక్షలు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు.ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్, నందిగామ ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నర్శింలు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,కుమార స్వామి గౌడ్,చంద్ర పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ గౌడ్, నవపేట్ రవీందర్ గౌడ్,నర్శింలు, సీతారాం మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, విగేష్న రెడ్డి, బుగ్గ శ్రవణ్, బుగ్గ సములయ్య గుండాల వేణుగోపాల్ శేఖర్ రెడ్డి , జాలగూడెం రాజు, బక్కోళ్ల యాదయ్య, తిరుపతయ్య, జింకల జంగయ్య, టీ మైపాల్, రాజలింగం గౌడ్ వెంకటేష్ , నర్సింహ వెంకట చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కులగూడ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో హాజరైన బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్, సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు జెట్టా రమేష్ ,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం: నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, వినాయక స్వామి, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి, పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అన్నారు. భక్తితో భగవంతుని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామస్తులందరూ ఐక్యతతో దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఎసీఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ చైర్మన్ మామిళ్ళ విఠల్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, అశోక్, జె.కె నర్సింలు, రాజు, మాజీ ఎంపీటీసీలు దేవేందర్ యాదవ్, శ్రీశైలం, దార సురేష్, బేగ్, నాయకులు జెట్ట రమేష్, వానరాసి నరసింహా, మహేష్, శివ, చెన్న కేశవులు, కుమార్ గౌడ్, నర్సింహా గౌడ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మోత్కుల గూడ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చి 6 నగర నిజం: నందిగామ మండలం పరిధిలోని మోత్కులగూడ గ్రామంలో గురువారం రోజు శ్రీ వినాయక స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో రమణీయంగా, కన్నుల పండుగగా సాగుతుంది. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీని గ్రామస్తులు, దేవస్థానం యాజమాన్య కమిటీ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా వేద పురోహితులు నిర్వహించిన అధివాస హోమములు, శయ్యాధివాసము, శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మరియు వినాయక, ధ్వజ స్థంభ ప్రతిష్ఠా కార్యక్రమములు, పూర్ణాహుతి కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము వేద పురహితులు వేద ఆశీర్వచన మంత్రాలతో తీర్థ ప్రసాదములు ఇచ్చి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరము ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పునర్నిర్మాణం వలన, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల వలన, వేద పురోహితుల వేదమంత్రోచ్ఛరణాల వలన ప్రకృతి పరవశించి పులకరించి గ్రామ అభివృద్ధికి సహకారం జరుగుతుందని అన్నారు. భక్తి భావం వలన ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని, ఈర్ష, ద్వేషం, అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి, భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని, తద్వారా గ్రామస్తులందరి మధ్యన మంచి సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. ఈ దేవాలయపున నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇప్పటికే 4,00,000/- రూపాయల విరాళాలు ఇవ్వగా గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో మోత్కూల్లగూడ మాజీ సర్పంచ్ నర్సిములు,మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాధవి రవీందర్, మొదలగుడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,వీర్లపల్లి మాజీ ఎంపీటీసీ కాట్నాలత శ్రీశైలం,అప్పారెడ్డి గూడ, మాజీ సర్పంచ్ జేకే నర్సింహులు,బండన్ గూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్,యండి బేగ్,ఉపసర్పంచ్ శివకుమార్,సింగల్ విండో డైరెక్టర్ నర్సిమ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు,జెట్ట రమెష్,నగేష్,ఈదులపల్లి గణేష్ గౌడ్,శ్రవణ్ గౌడ్,దినేష్ సాగర్, శివ చారి,మాజీ వార్డ్ మేబెర్స్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి




నారాయణపేట,మార్చి 6 (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని క్రిష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామ రైతు వేదికలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కందూరు రామ్ రెడ్డి లయన్స్ క్లబ్ కంటి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ గారు, నియోజకవర్గ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు సందర్భంగా విజయోత్సవ సంబరాలు



(హవేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 06. మెదక్ ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజి రెడ్డి ఘనవిజయం సందర్భంగా బిజెపి హవీలు ఘనపూర్ మండల శాఖ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ విజయోత్సవ సంబరాలు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీ పాల్, రంజిత్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ శ్యామ్ ప్రభు.... ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ప్రభాకర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు కుమార్ నాయక్, సురేందర్ గౌడ్ సత్యం ఆంజనేయులు నవీన్,నిఖిల్, విష్ణు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం శంషాబాద్ మల్లిక కన్వెన్షన్ హాల్ లో షాద్ నగర్ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వన్నాడా లావణ్య ప్రకాష్ గౌడ్, కుమార్తె, అమీర్పేట్ ఫంక్షన్ హాల్లో చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంగళ శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, చేగుర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంకాల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు ఆవుల శివశంకర్, ఎం భాస్కర్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, ఎం యాదగిరి గౌడ్, పెబ్బే రవితేజ, ఎల్ రవి గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర నరసింహ, గడ్డం యాదగిరి, వెంకట్ చారి, కొత్తూరు రాజశేఖర్, నరేష్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి



(హవేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 06. మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలంలోని శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం మాజీ చైర్మన్ పట్లోళ్ల. విష్ణువర్ధన్ రెడ్డి బామ్మర్ది మనోహర్ రెడ్డి వివాహం రమణి రెడ్డి తో గురువారం గుమ్మడిదల టోల్ గేటు దగ్గర గల జిఎస్ఎన్ గార్డెన్ లో జరిగింది.ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూల గూడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ 6 నగర నిజం సమాజంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే వీర్రపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యం శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్, టి మైపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

## కోటకొండ చైతన్య స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



నారాయణపేట,మార్చి 6, ( నగర నిజం ):నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని గల ప్రైవేట్ పాఠశాల చైతన్య స్కూల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు క్లాసులు బోధించడం మిగతా విద్యార్థులు ఉత్సాహంగా ఆకట్టుకున్నారు. 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా. కలెక్టర్ గా కావ్య శ్రీ. ప్రిన్సిపాల్ గా అశ్విని. డీఈవో ముబ్బసిర్. ఎంఈఓ మణికంఠ. అడిషనల్ కలెక్టర్ కార్తీక్. ఫీదా హోదాల్లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వహించారు. వీరందరికీ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం. ప్రతాప్ వెంకటయ్య అనిత సరళ ధర్మవతి సునీత మహేశ్వరి ఎం అనిత నరేష్ పూజ రాజమణి కళావతి. నువ్వు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం
## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం కేశంపేట మండలం బైరఖాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భగవంతుడిని మనసుతో ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులను కళ్యాణోత్సవ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగరావు, మాజీ సర్పంచులు యాదగిరి రావు, వెంకటయ్య నాయకులు జమాల్ ఖాన్, సాజిద్, బాబు, ద్రోణాచారి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్‌లో గుంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర కిట్ల పంపిణీ

• 50 మంది నిరుపేదలకు నిత్యవసర కిట్లను పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నాయకుడు చందుగౌడ్



మార్చ్ 06,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో గుంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసరాల కీట్లను కాంగ్రెస్ యువ నాయకుడు చందుగౌడ్ చేతుల మీదిగా 50 మంది నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.నిత్యవసర కిట్లను పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కథలయ్య, వెంకటయ్య, అవినాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల చైతన్య సమితి అధ్యక్షుడు మూల కేశవులుకు బెదిరింపులు

• మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మూల కేశవులు



మార్చ్ 06,(నగరనిజం ప్రతినిధి)ఒక కేసు విషయంలో జోక్యం చేసుకున్నాడని వనపర్తి జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు తమను ఫోన్లో బెదిరిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని మాలల చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మూల కేశవులు అందోళనవ్యక్తం చేశారు.సదరు వ్యక్తిపై మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడాతు తమకు సంబంధం లేని కేసులో కావాలని నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు.మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి అనుచరులమంటూ నీ అంతు చూస్తామంటూ ఈ కేసులో తలదూరిస్తే నీ సంగతి తేలుస్తామన్నారని ఆరోపించారు.తాను కూడా ఉద్యమాల గడ్డ నుంచే వచ్చానని ఎవరు బెదిరించిన భయపడే ప్రసక్తి లేదని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యాటారం చెన్నయ్య ,పంబ వెంకటస్వామి, గాజుల యాదగిరి,మండల సుధాకర్ పాల్గొన్నారు.

## 8న జరుగు జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

• రాజీమార్గం రాజమార్గం సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి పేట సిఐ శివశంకర్



నారాయణపేట, మార్చి 6, (నగర నిజం): ఈనెల8-03-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఒక ప్రకటనలో మాట్లాడుతు... జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని సీఐ తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు

• రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,



ఖమ్మం : మార్చి 6, ( నగర నిజం ప్రతినిధి ):నగరంలోని యం.యన్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు దశ దిన కర్మ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్,



ఖమ్మం : మార్చి 6, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా మండలం సిరిపురం గ్రామంలో ఇటీవల మరణించిన మట్టూరు కమల గారి దశ దిన కర్మ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలి.

• సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షు భూపాల్ డిమాండ్



నారాయణపేట,మార్చి 6, (నగరనిజం):జరుగుతున్న ధరలకనగుణంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంటు పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రోజు ఉద్యోగ కార్మికుల ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొని మాట్లాడారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిస్మెంటు పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకనుగుణంగా 2012 నుంచి నేటి వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు .పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతన జీవోలను సవరించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .గాథ టీ ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కనీస వేతనం ప్రతిపాదనలకే పరిమిత ము చేసిందన్నారు.గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయన్నారు.పారిశ్రామిక యజమనులకు లాభాలు కూడపెట్టెందుకే కనీస వేతన జీఓలను సవరించడం లేదని ఆరోపించారు.కనీశ వేతన సలహా మండలంలో ప్రభుత్వ భజనపరులకే స్థానం కల్పించి కార్మికుల పక్షాన పోరాడే సిఐటియు వంటి కార్మిక సంఘాలను విస్మరించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగవ కార్మిక కోడ్లు ఏప్రిల్ నుంచి అమలు కాబోతున్నాయని ఇవి అమలు అయితే కార్మికులు కనీస హక్కులను కోల్పోతారని కనీస వేతనం అడిగే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయే ప్రమాదం నెలకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను వెనక్కి నెట్టేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ధర్నాలు సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు విజయ వర్ధన్ రాజు ఉపాధి హమి పథకం క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు ప్రసాద్, మానికప్ప వివో ఎలా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లడారు .అనంతరం నారాయణపేట కలెక్టరేట్ ఏఓ జయసుధ గారికి వినతిపత్రం అందజేసారు . బాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సాయిలు బీసీ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కృష్ణ మడివాల్ ,ఉమాదేవి ,లక్ష్మీదేవి ,104 ఆరోగ్యశ్రీ ఉద్యోగ నేతలు భాస్కర్ హమాలీ యూనియన్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నీ అభినందించిన

• నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,మార్చి 6, ( నగర నిజం):జారండ్ రాజధాని రాంచీలో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ పోలీస్ బృందం ఓవరాల్ టీమ్ ఛాంపియన్షిప్ తో పాటు అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక పథకాలు సాధించి అగ్ర భాగాన నిలిచింది. అందులో నారాయణపేట కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ బాంబు డిస్పోజల్ టీమ్ నుండి రూమ్ సెర్చింగ్ లో ప్రతిభ కనబరిచి రూమ్ సెర్చింగ్ ఈవెంట్ లో ప్రతిభ కనబరిచి సెకండ్ పొజిషన్లో ట్రోఫీ సొంతం చేసుకోవడం జరిగింది. అందులో జిల్లా నుండి పాటిస్పేట్ చేసి ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ ఈ రోజు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారినీ మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు కానిస్టేబుల్ ను అభినందించి ప్రశంసా పత్రం అందించడం జరిగింది.

## నేటికీ మహిళలు అన్ని రంగాలలో అణిచివేత ఆర్థిక అసమానతలు దోపిడీకి గురి

• ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్.సుధాకర్

• అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రాన్ని ఆవిష్కరణ



నిర్మల్ మార్చి 6 (నగరనిజం న్యూస్ )నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బి అరుణ ఆధ్వర్యంలో115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రాన్ని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్.సుధాకర్ ముఖ్యఅతిథిగావిచ్చేసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8 వ తారీకు నా అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం ప్రపంచ శ్రామిక మహిళ ఉద్యమముగా చరిత్రలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది భారతదేశంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పట్ల ఆకాశంలో సగము భూమిపై సగము భాగమైనటువంటి మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అసమానతలు దోపిడీ అణిచివేత లను నేటికీ ఎదుర్కొంటా ఉన్నారు . ఈ దేశంలో ఒకవైపు దేశంలో మహిళల పట్ల కట్టుబొట్టు ఆచారాలు పని పాట చదువులు ఉద్యోగాలు విషయాలలో చులకన చేయబడతా ఉన్నారు. సామ్రాజ్యవాద విష సాంస్కృతిలో భాగంగా మార్కెట్లో సరుకు లాగా చూసే ప్రపంచ సుందరీమణుల అందాల పోటీలు హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి ఒకవైపు మహిళలను ప్రేమ పేరుతో వంచిస్తూ కులము పేరుతో వంచిస్తూ దాడులు దౌర్జన్యాలు చేస్తా ఉన్నారు ఒకవైపు మహిళల ఆర్థిక సోలంబన దిశగా ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయి అని చెప్పుకుంటూ స్త్రీ స్వేచ్ఛ లేకుండా పురుషాధిక్యతలో కొనసాగుతా ఉన్నారు స్త్రీ పురుష సమానత్వము సమాన వేతనము కొరకు పోరాడుతూ స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాల్సినటువంటి అవసరమో ఉన్నది. ఇందులో భాగంగానే భారత దేశంలో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షాల ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో సంవత్సర కాలంగా 200 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను పిల్లలను యువకులను సుమారు 300 మందికి పైగా మావోయిస్టు కేంద్ర సైనిక బలగాలు ఎన్కౌంటర్ల పేరుతో హత మార్చారు గిరిజనుల పాదాల కింద ఉన్నటువంటి అటవీ భూములలో అపారమైనటువంటి ఖనిజ సంపదలు బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ప్రాణముగా పెట్టి కాపాడుకుంటున్నా ఆదివాసి గిరిజనులను మావోయిస్టులుగా ముద్ర వేసి అడవి నుంచి వారిని గెంటివేయడానికి ఒక అంతిమ యుద్ధముగా ప్రకటించింది ఇవాళ 400 క్యాంపులు లక్ష సైనిక బలగాలు రాకెట్లు లాంచర్ల తోటి యుద్ధ విమాన యుద్ధ విమానాలు అధునాతనమైనటువంటి పరికరాలతో మరణముదంగానే మోగిస్తున్నారు దీనిలో భాగంగానే ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు పాల్పడి ఆ తర్వాత ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపుతున్నారు. ఈ ఆపరేషన్కు వ్యతిరేకంగా 115వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆపరేషన్ వ్యతిరేకంగా పోరాటం చేయాలని సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగశీల మహిళా సంఘం నిర్మల్.జిల్లా అధ్యక్షురాలు బి అరుణ,నాయకురాలు,జ్యోతి ,లావణ్య ,పద్మ ,రమ్య, గోదావరి, గంగ ,రైతు కూలీ సంఘం నిర్మల్ జిల్లా నాయకులు పెద్దులు తదితరులు పాల్గొన్నారు

## జానా రెడ్డి పై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు హేయనీయం

• తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతి కార్ పోకల కిరణ్ మాదిగ



న్యూఢిల్లీ మార్చ్ 6(నగరనిజం న్యూస్): తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతి కార్ పోకల కిరణ్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ బంధువు సీనియర్ నేత మాజీ మంత్రి కుందురు జానారెడ్డి గారు పై చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న ) వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.జానారెడ్డి గారి జీవితం మొత్తం పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు నిగర్వి, సుదీర్ఘ తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని మకుటంలేని మహా మనిషి వారికి కులం, మతం ,వర్గం అంటూలేని తెలంగాణ సాధకుడు జానారెడ్డి గారు, ఇలాంటి విలువలు కలిగిన వ్యక్తి పట్ల స్థాయికి మించి మాట్లాడితే మంచిది కాదు అని,నీకు దమ్ము ఉంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించు అంతేకాని జానారెడ్డి గారి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నల్లగొండ జిల్లాలో ప్రతి మాదిగ పల్లెను అడుగు జానయ్య మాదిగ అని,ప్రతి మాల పల్లెను అడుగు జానయ్య మాల అని,ప్రతి తండాను అడుగు జాను నాయక్ అని,జాన య్య గౌడ్ అని,జానయ్య యాదవ్ అని,జానయ్య ముదిరాజ్ అని ఇలా సబ్బండ వర్గాల ఆరాధ్యుడిగా ఉన్న జానారెడ్డి గారు కుల గణన విషయంలో కుట్రలు చేస్తున్నారని విమర్శించే అర్హత చింతపండు నవీన్ కు లేదన్నారు.నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు ఎలా బుద్ధి చెప్పాలో మాకు బాగా తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గొల్లపల్లి దయానంద రావు గారు పాల్గొన్నారు.

# తాను ఎమ్మెల్సీ అడగటం లేదు.. అడగను

● కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి



హైదరాబాద్ మార్చి 6 (నగరనిజం న్యూస్ )తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు.2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎంపీపీ యం ప్రియాంక శివశంకర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల రంగాపూర్ గ్రామానికి చెందిన రంగురాణి చాకలి మల్లమ్మ తోట నీరజ సంఘం యాదమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేశ్వర్, ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్, పార్టీ ప్రెసిడెంట్ జంగ నరసింహులు మాజీ ఎంపిటిసి కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవీందర్ గౌడ్ జింకల జంగయ్య టి మహిపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలుగా భానుక నర్మదా మల్లికార్జున్



మార్చి 6 (నగరనిజం న్యూస్ )కంటోన్మెంట్ నామినేటెడ్ బోర్డు సభ్యురాలుగ మాజీ వైస్ చైర్మన్ భానుక నర్మదా మల్లికార్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తనను నామినేటెడ్ బోర్డ్ సభ్యురాలుగా నియమించినందుకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి రతన్ సింగ్, కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ లకు బానుక నర్మదా మల్లికార్జున్ ధన్యవాదాలు తెలిపారు. తమను వెన్నంటి ప్రోత్సహిస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు భానుక నర్మదా మల్లికార్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంటు బిజెపి కార్యకర్తలకు నాయకులకు కంటోన్మెంట్లో వివిధ సంఘాలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కారోబార్ రాజు కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసుల బుచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు,



షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామపంచాయతీ కారోబార్ రాజు కుమారుడు జన్మదిన వేడుకలు అప్పా జంక్షన్ కాళీ మందిర్ వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బసుల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కోల యాదయ్య, బి అంజయ్య, పి మాణిక్యం, పాల్గొన్నారు.

# ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మేకగూడ ముస్లిం మైనార్టీ మాజీ సదర్ మొహమ్మద్ నసీరుద్దీన్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 6 నగర నిజం నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మేకగూడ ముస్లిం మైనార్టీ మాజీ సదర్ మొహమ్మద్ నసీరుద్దీన్ గురువారం సాయంత్రం ముస్లిం సోద రులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు చిన్న పెద్ద తేడా లేకుండా ఉపవాస దీక్షలో ఉంటూ మండుతున్న ఎండలో వేడిని లెక్కచేయకుండా చుక్క నీరైనా ముట్టకుండా భక్తి శ్రద్ధాలతో ఉపవాసం నిర్వహిస్తారు. ఇంత పవిత్రమైన ఉపవాసాలు నిర్వహించే భక్తులకు త్రాగు నీరు ఇచ్చిన, కడుపునిండా అన్నం పెట్టిన మనకు పుణ్యమే అన్నారు.

# రేపు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

● ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం : మార్చి 6, ( నగర నిజం ప్రతినిధి ): కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు జరిగే కూసుమంచి, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఆయా మండలాల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.**

# తెలంగాణలో ఇదే తరహా ఫలితాలు పునారావృతం అవుతాయి.

● ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ విజయోత్సవ సంబురాల ర్యాలీ



ఖమ్మం : మార్చి 6, ( నగర నిజం ప్రతినిధి ): నేలకొండపల్లి రానున్న ప్రతీ ఎన్నికలలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ లో ఇవే ఫలితాలు వస్తాయని పేర్కోన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, మేధావులు బీజేపీ కి అండగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్ కు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. రానున్న అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ కు పరాజయంతప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణారావు, దుర్గారావు షేక్ షర్ఫోద్దీన్ సూరేపల్లి జ్ఞానరత్నం కళ్యాణం నాగేశ్వరరావు దివాకర్ అడపాల శ్రీను వీరబాబు కంటి లక్ష్మినారాయణ, గోపి, హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష క్రాంతి గిరి తదితరులు పాల్గొన్నారు.

# విజెఐటి కళాశాలలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) స్టేట్ కన్వెన్షన్ జెన్ ఏఐ.

● "ప్రారంభించిన వి. జె. ఐ. టి చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి."




మొయినాబాద్,06 (నగర నిజం):విద్యా జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విజెఐటి), హైదరాబాద్ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) స్టేట్ కన్వెన్షన్ జెన్ ఏఐ నిర్వహించింది. సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కంప్యూటర్ సైన్స్ రంగంలో తాజా పరిణామాలను చర్చించడానికి ఈ కార్యక్రమం నిపుణులు, విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది.ఈ సమావేశాన్ని వి జె ఐ టి చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర రెడ్డి ప్రారంభించారు, అతను జెన్ ఏఐ రంగం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో సాంకేతికత మరియు ఆవిష్కరణల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ముఖ్య ఉపన్యాసం ఇచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్‌స్కేప్‌లో స్థిరమైన అభ్యాసం మరియు నైపుణ్య అభివృద్ధి యొక్క అవసరాన్ని డాక్టర్ రెడ్డి హైలైట్ చేశారు.డిబిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి రామ్ బొమ్మరాజు ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా , తన ప్రసంగంలో, సైరామ్ పరిశ్రమలను మార్చడంలో దాని పాత్ర మరియు సాంకేతికంగా నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ గురించి మాట్లాడారు. అతను సవాళ్లను స్వీకరించడానికి మరియు ఆవిష్కరణను కొనసాగించమని విద్యార్థులను ప్రోత్సహించాడు.టెక్ కమ్యూనిటీలో సహకారం మరియు నెట్‌వర్కింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి సి.ఎస్.ఐ హైడ్ చైర్మన్ సి సుధాకర్ మాట్లాడారు. సిఎస్ఐలో కీలక వ్యక్తి రాజు ఎల్. మాట్లాడుతు వనరులు మరియు అవకాశాలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆకర్షణీయమైన సాంకేతిక సెషన్లు, పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, డిజైన్ ఎ థాన్ అండ్ కోడ్ ఎ థాన్, పాల్గొనేవారు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో కొత్త జ్ఞానం మరియు ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందటానికి అనుమతిస్తుంది. వివిధ కళాశాలల నుండి 800 రిజిస్ట్రేషన్లు స్వీకరించబడింది. వి.జె.ఐ.టి. చైర్మన్ డాక్టర్ శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీన్ మరియు ఇన్-ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. పద్మజా, అకాడెమిక్ కోఆర్డినేటర్ శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మిస్టర్ వెంకట చాలం, ఈవెంట్ కన్వీనర్ డాక్టర్ అరుణ కుమారి, హెచ్ ఓ డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు



కుకునూరు పల్లి మండలం, మార్చి ,6,(నగరనిజం): కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి భారీ విజయోత్సవ సంబరాలలో భాగంగా ఈ రోజు కుకునూరుపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బానసంచాలు కాల్చి,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిల్ మెంబర్ గౌరారం క్రిష్ణ ,జనరల్ సెక్రెటరీలు దాసరి స్వామీ, రెడ్డమైన నాగరాజు ఉపాధ్యక్షులు బోనాల రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఏలేశ్వరం నాగరాజు, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు డాకూరి కుమారస్వామి, యువ మోర్చ మండల అధ్యక్షుడు ఈసాల నవీన్ మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పలుగొనడం జరిగింది, ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి భారతీయ జనతా పార్టీనీ కుకునూరుపల్లి మండలంలోని గ్రామాలలో మరింత బలపరుస్తామని విశ్వాసం వ్యక్తం చేశాడు.అనుముల సంపత్ రెడ్డి కుకునూర్పల్లీ మండల శాఖభారతీయ జనతా పార్టీ


# మక్తల్ సీఐగా రామ్‌లాల్ బాధ్యతల స్వీకరణ



**నారాయణపేట మార్చి 6, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మక్తల్ సీఐగా రామ్ లాల్ గురువారం బాధితుల స్వీకరణ చేపట్టారు. మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.**

# త్రిశక్తి క్షేత్రంలో...డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

● ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి, 6,(నగర నిజం):మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో గురువారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించగా, డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ దేవతల విగ్రహాల ప్రతిష్టతో గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా భగవాన్ నామస్మరణతో మానసిక ప్రశాంతత దక్కుతుందని, తద్వారా ముక్తికి మార్గం లభిస్తుందని అన్నారు. గ్రామ దేవతల చల్లని చూపుతో ప్రజలు పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఏటా దేవీ దేవతలను సంతృప్తిపరిచేందుకు పండగ, ఉత్సవాలు నిర్వహించి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. కాగా మొదటగా వేద పండితులు రాజశేఖర శర్మ నేతృత్వంలో శ్రీ మహంకాళమ్మ, శ్రీ పెద్దమ్మ, శ్రీ నల్ల పోచమ్మ విగ్రహాలను ప్రతిష్టించడంతోపాటు ప్రాణ ప్రతిష్ట, నేత్రోన్మిలనం, మహా నైవేద్యం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వూడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, సత్యం, ప్రభాకర్, రాజలింగం, కొల్లూరి సత్యం, గుండు లక్ష్మణ్, రమేష్ గౌడ్, రాములు గౌడ్, కన్నా యాదవ్, శ్రీరామ్ కృష్ణ, కదుల్ల దేవేందర్, కాటు కళ్యాణ్, కాటు రాజు, ఎల్ల వెంకటేశం ,తలారి రాజు, కదుల్ల రామరాజు, ముదిరాజ్ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట సుజాత రామలింగారెడ్డి




అక్బర్ పేట భూంపల్లి మండలం, మార్చి, 6 ,(నగర నిజం): మోతే గ్రామనికి చెందిన కోరంపల్లి బాల్ రెడ్డి కుమారుడి వివాహానికి సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు  సోలిపేట సుజాత రామలింగారెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మక్తల్‌లో  కతలప్పకు ఘన సన్మానం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణపేట,మార్చి 6( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని  మక్తల్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కతలప్ప గారు పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ప్రజలకు అందించిన సేవలకు గాను ఉద్యోగ విరమణ అయిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఎస్. రాములు నూతన గృహప్రవేశానికి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ హాజరై ఆశీర్వదించారు.

- ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారీ పాల్గొన్నారు.




మొయినాబాద్,06(నగర నిజం)చిలుకూరు గ్రామంలోని ఎస్. రాములు గారి నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసించిలుకూరుహ చారి మరియు ప్రియ మిత్రులు జ్ఞానేశ్వర్, అజయ్ రెడ్డి, ఈసంపల్లి కృష్ణ, నూతన గృహప్రవేశంలో పాల్గొని స్వప్న దశరథ పుణ్య దంపతులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క గృహప్రవేశంలో చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పంతులుగారు మరియు వారి ప్రియ శిష్యులు పవన్ కుమార్ పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

## తెలంగాణలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు



నారాయణపేట,మార్చి 6,( నగరనిజం ): రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు నిర్వహించనున్నారు. ఉదయం 8 గం. నుంచి మధ్యాహ్నం 12:30 గం. వరకు తరగతులు జరగనున్నాయి. 10వ తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం తరగతులు నిర్వహించనున్నారు.

# -తెలంగాణలో పాగా వేస్తాం - బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం పట్ల పరమేష్ గౌడ్ హర్షం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కొండా ధీమా



రాజేంద్రనగర్, మార్చి 6(నగరనిజం ప్రతినిధి):ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పరిశీలించి చూస్తే త్వరలోనే తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పాగా వేయడం ఖాయమని ఆ పార్టీ శంషాబాద్ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ జోస్యం చెప్పారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అఖండ విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టు వంటివని పరమేష్ గౌడ్ పేర్కొన్నారు.ఉపాధ్యాయులు, పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. బ్యాలెట్ పత్రం ఆధారంగా జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు చరమగీతం వంటివని పరమేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా నరేంద్ర మోడీ పాలనకు పట్టం కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భారతీయ జనతా పార్టీని ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందని కొండా పరమేష్ గౌడ్ జోస్యం చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఇందుకు పెద్ద ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలకు భ్రమలు తొలగిపోయాయని, ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పదేళ్ల కేసిఆర్ పాలలపై విసిగెత్తిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు. అయితే ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం సతమతమవుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పాగా వేయడం ఖాయమని పరమేష్ గౌడ్ విశ్వాసం ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించిన ఉపాధ్యాయులు, పట్టబద్ధులకు పరమేష్ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.

## ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాచమల్ల వర్ధన్





రాజేంద్రనగర్, మార్చి 6(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన విద్యార్థి విభాగం నేత రాచమల్ల వర్ధన్ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు వర్ధన్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర  అధ్యక్షుడు వెంకటస్వామి ఆదేశాలు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ సిద్ధాంతి గ్రామానికి చెందిన రాచమల్ల వర్ధన్ విద్యార్థి విభాగంలో చురుకైన నేతగా కొనసాగుతున్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఎన్ఎస్ యుఐ లో చురుకైన విద్యార్థి నేతగా ఎదిగిన రాచమల్ల వర్ధన్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి ఆదేశాలు జారీ చేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి తో పాటు పార్టీ అధిష్టానానికి రాచమల్ల వర్ధన్  కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలతో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన రాచమల్ల వర్ధన్

- ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు నేతలకు కృతజ్ఞతలు






రాజేంద్రనగర్, మార్చి 6(నగరనిజం ప్రతినిధి):ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాచమల్ల వర్ధన్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు గురువారం నాడు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లిన రాచమల్ల వర్ధన్.... తనను ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు చెబుతూ శాలువా కప్ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి,పీసీసీ నేత అద్దంకి దయాకర్,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫయ్యూమ్ భాయ్,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ను సైతం వర్ధన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు వారికి శాలువా కప్పి కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శంషాబాద్ మాజీ సర్పంచ్ ఆర్ గణేష్ గుప్తా ను సైతం వర్ధన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు వారికి శాలువా కప్పి కృతజ్ఞతలు చెప్పారు.దళిత సామాజిక వర్గానికి చెందిన తన పై ఎంతో నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆయన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు చెప్పారు. మరోవైపు చిన్న వయసులో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వర్ధన్ ను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత గణేష్ గుప్తా తదితర నేతలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు వర్ధన్ ను ఆశీర్వదించారు.

## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

- క్షేత్ర స్థాయిలో ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ బ్యూరో/నగర నిజం మార్చి-06ఈ వేసవిలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం  కలెక్టరేట్ సమావేశ హాలులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై  అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎస్సీ ట్రాన్స్కో శంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్స్ రవీంద్ర కుమార్, శివ దయాల్ మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో  తాగునీటి సంబంధించి గ్రామస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని గ్రామాల్లో, మండలాల్లో ,మున్సిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగలన్నారు . త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి గృహిణులను అడిగి నీటి సరఫరా గురించి అడిగివేసవిని దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కడైనా పైప్ లైన్ పాడైతే సంబంధిత శాఖ అధికారులతో పనులు చేయించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు సాగాలన్నారు ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పావాతావరణ అసమతుల్యత వల్ల వర్షాలు పడే అవకాశం ఉంటే టార్ ప్లైన్ సీట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు పనిచేసే దగ్గర త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు అందుబాటు ఉంచుకోవడంతోపాటు  వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని  ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకుని సన్ స్ట్రోక్ సోకిన వారిని ప్రాథమిక  చికిత్సలు ఎలా చేయాలనే దానిపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వర్కర్స్ కు వేసవి తాపాన్ని  దృష్టిలో పెట్టుకొని పని వేళలో  మార్పులు చేయాలన్నారు.నిరంతరాయ విద్యుత్ సరఫరాపై మున్సిపాలిటీలు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఎదుర్కొంటే విద్యుత్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, డబ్ల్యూ ఎస్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీగూడలో ప్రియురాలి ఇంటి ముందు ప్రియుడు ఆత్మహత్యాయత్నం

- ప్రియురాలు ఇంటి పైకి ఎక్కి ఫ్లోర్ క్లీనర్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ప్రియుడు సోను
- యువకుడిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించిన మైలార్ దేవ్ పల్లి పోలీసులు





రాజేంద్రనగర్, మార్చి 6(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం కలకలం రేపింది. ప్రియురాలు తన ప్రేమను తిరస్కరించడంతో ఆమె ఇంటి వద్దకు చేరుకున్న ప్రియుడు హల్చల్ సృష్టించాడు. చనిపోతానంటూ బెదిరిస్తూ ఫ్లోర్ క్లీనర్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తారీకు అందించిన సమాచారంతో రంగంలోకి దిగిన మైలార్దేవ్ పల్లి పోలీసులు యువకుడిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. గురువారం నాడు కలకలం రేపిన ఈ ఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... హైదరాబాద్ లోని భాగ్ లింగంపల్లి ప్రాంతానికి చెందిన సోను (21) ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాడు. అయితే మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డ్ బృందావనం కాలనీకి చెందిన 21 ఏళ్ల యువతి ప్రస్తుతం ఎల్.ఎల్.బి చదువుతోంది. అయితే ఇద్దరి మధ్యలో పరిచయం కాస్త ప్రేమకు దారి తీసినట్టు తెలుస్తోంది. గడిచిన మూడేళ్లుగా వీరి మధ్యలో ప్రేమాయణం సాగినట్లు చెబుతున్నారు. అయితే గత కొంతకాలంగా యువతి సోను దూరం పెట్టింది. దీంతో ఆగ్రహించిన సోను (21) గురువారం నాడు లక్ష్మీగూడలోని యువతి ఇంటి వద్దకు చేరుకొని హంగామా సృష్టించాడు. తనతో మాట్లాడాలని, లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరిస్తూ హల్చల్ చేశాడు. అయినప్పటికీ యువతి స్పందించకపోవడంతో ఆమె ఇంటికి ఎదురుగా ఉన్న మిద్దె పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించాడు. అయినప్పటికీ స్పందన రాకపోవడంతో తనతో పాటు వెంట తెచ్చుకున్న ఫ్లోర్ క్లీనర్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు మైలార్దేవ్పల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్సై పైడి నాయుడు తదితర పోలీసులు... యువకుడిని అదుపులోకి తీసుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సోను ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్సై పైడి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ కేంద్రంలో విజయోత్సవ ఉత్సవాలు



మెదక్ బ్యూరో/నగర నిజం: ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ మెదక్, నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌరవ శ్రీ మల్క కొమురయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ కేంద్రంలో విజయోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించి ఓటు వేసినటువంటి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మిత్రులకు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ ,ఓబిసి మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్ద రమేష్ గౌడ్ గారు, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బదే బాలరాజు గారు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్ , సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి , నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గారు, నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు సంఘసాని రాజుగారు, బిజెపి సీనియర్ నాయకులు నగేష్ , నర్సాపూర్ మండల్ బిజెపి ఉపాధ్యక్షులు బాలరాజు , చిలిపిచెడ్ మండల్ మాజీ అధ్యక్షులు దశరథ్ , బిజెపి సీనియర్ నాయకులు సంతోష్ ,మాజీ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు కృష్ణ , బూత్ అధ్యక్షులు సాయినాథ్ , దుర్గాప్రసాద్ , శ్రీకాంత్ , బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షులు వినయ్ ,బీజేవైఎం నర్సాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి వంశి , చిలిపిచేడ్ బీజేవైఎం మాజీ అధ్యక్షుడు సత్యం , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి- కలెక్టర్ రాహుల్ రాజ్-



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ : గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పీఎం విశ్వకర్మ పథకంపై అధికారులు, అమలు కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులవృత్తిదారుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించారని, టైలరింగ్, బార్బర్, భవన నిర్మాణ ,. ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించడం పట్ల విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్ కలెక్టర్.



మెదక్ బ్యూరో/నగర నిజం:మెదక్ జిల్లా పాపన్నపేట 06 గురువారం 2025. పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో విద్యుత్ సరఫరా పై గ్రామస్తులను స్వయంగా అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్పాపన్నపేట మండలం మిన్పూర్ సబ్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుగురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం కూడా మిన్పూర్ 220/132 కె వి సబ్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంతరాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల ఆభిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్ర మంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించ కూడదని సూచించారు . విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ మండలంలో ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



మెదక్ బ్యూరో/నగర నిజం: గత నెల 27 వ తారీఖున జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ టీచర్ ఎమ్మెల్సీ గా మల్కా కొమురయ్య గారు మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా అంజి రెడ్డి గారు గెలుపొందిన సందర్భంగా ఈరోజు మనోహరాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, మాజీ సర్పంచ్ లు నత్తి మల్లేష్ ముదిరాజ్, సంద ఐలయ్య యాదవ్, జిల్లా నాయకులు పాగాల అజయ్ కుమార్, కొల్తూరి నరేష్ గౌడ్, కుమ్మరి నాగరాజు, తలారి రమేష్ ముదిరాజ్, మండల నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్,సాయి కిరణ్ గౌడ్, నారం రాజు, మామిళ్ళ ప్రణయ్, ఎర్ర కృష్ణ, మింగేడి కిరణ్, ఏమ నాగరాజు, కర్రె కనకరాజు, నాగేందర్ ముదిరాజ్, చల్ల నరేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్

- ఆరాంఘర్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసుల సమావేశం
- ట్రాఫిక్ రూల్స్ పై సీఐ రాజేందర్ గౌడ్ దిశా నిర్దేశం





రాజేంద్రనగర్, మార్చి 6(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ పరిధిలో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోపాటు తప్పనిసరిగా తమ వాహనాల డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ (బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా) వద్ద ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ఆటో డ్రైవర్ల ఆగడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో గురువారం నాడు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ ఆరాంఘర్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించి తీరాలని ఆయన సూచించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ సహా తమ ఆటోలకు సంబంధించిన ప్రాపర్ డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని సీఐ రాజేందర్ గౌడ్ ఆదేశించారు. మరోవైపు చాలామంది ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు అమర్చడం లేదన్నారు. ఇకనుండి తప్పనిసరిగా వాహనానికి నాలుగు వైపులా కనిపించేలా నంబర్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఆటో డ్రైవర్లు ఆరాంఘర్ చౌరస్తా వద్ద బస్టాపుల్లోనే కాకుండా చౌరస్తాల వద్ద ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నిలుపుతూ ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ఆటో డ్రైవర్లు ఈ పద్ధతిని మార్చుకోవాలని సీఐ రాజేందర్ గౌడ్ వారికి దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని ఆటో డ్రైవర్ల పై ఇకనుండి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్ హెచ్చరించారు.

## చౌళ్ళ రామారం గ్రామంలో అంగన్వాడి స్కూల్ మొదటి కేంద్రంలో స్వపరి పాలన దినోత్సవం

### అంగన్ బడి టీచర్ రాయల నిరీక్షణ ఘనంగా నిర్వహించారు





యాదాద్రి భువనగిరి జిల్లా/(నగర నిజం):యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం. చౌల్ల రామారం గ్రామం లో స్వ పరిపాలన పాలన దినోత్సవం ఘనంగా అంగన్వాడి స్కూల్లో లో చిన్న పిల్లలు. సూపర్వైజర్గా అంగన్వాడి టీచర్స్‌గా అనేక వేషధారణలతో అంగన్వాడి స్కూలు పెద్దల్ని తల్లిదండ్రులని అందర్నీ అలరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు మండల సంబంధించిన అందరి అధికారుల సహకారంతో చౌళ్ల రామరం గ్రామ మంచి అంగన్ బడి తీర్చి దిద్దుతానని పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం గుడ్లు ఎప్పటికప్పుడు తాజాగా అందిస్తున్నామని టీచర్ రాయల నిరీక్షణ తెలిపారు.

# అటానమస్ పేరుతో ఇంజనీరింగ్ కళాశాల దోపిడి

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కళాశాల యాజమాన్యాలు
- అటానమస్ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాయికాడి శంకర్
- ఇబ్రహీంపట్నంలో ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశం



ఇబ్రహీంపట్నం, మార్చి 6 (నగరనిజం) : అటానమస్ పేరుతో ఇంజనీరింగ్ కళాశాలలు దోపిడి చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాయికాడి శంకర్ ఆరోపించారు. ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్న ఇంజనీరింగ్ కళాశాలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం పాషా,నరహరి స్మారక కేంద్రంలో ఫీజుల దోపిడీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలు దోపిడి చేస్తున్న ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కళాశాలలో నాణ్యమైన విద్యను అందించకుండా, వారికి సరైన ఉద్యోగ, అవకాశాలు కల్పించకుండా తమకు మళ్ళీ ఫీజులు పెంచమని కోరడం సరైంది కాదని అన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ కోట్ల రూపాయలను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. అటువంటి ఇంజనీరింగ్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐసిటీఈ నిబంధనలు పాటించకుండా జేఎన్టీయూ నామ్స్ ను గాలికి వదిలేసి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటానమస్ పేరుతో నాణ్యమైన విద్యను అందించకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. విద్యను వ్యాపారంగా చేసి లక్షల రూపాయలు దోచుకుని గుమస్తాలుగా తయారు చేస్తున్నాయన్నారు. వెంటనే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడిట్ రిపోర్టు క్షుణ్ణంగా పరిశీలించాకే ఫీజులు నిర్ణయించాలన్నారు. తప్పడు రిపోర్టు చేసే కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఫీజులు దోచుకుంటున్న అటానమస్ కళాశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు వంశీ, వేణు, అజయ్, తదితరులున్నారు.

# విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి





- విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం, ఆవిష్కరణలు వెలికి తీయాలి
- క్రీడల ద్వారా నూతన ఆవిష్కరణలకు పదును పెట్టాలి
- విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి
- ఏవీఎన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి
- విద్యార్థులు 2కే వంటి అవకాశాలను సద్వినియోగించుకోవాలి
- ఏవీఎన్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ నవీన్ రెడ్డి
- ఏవీఎన్ కళాశాలలో జాతీయ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, మార్చి 6 ( నగరనిజం ) : విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఏవీఎన్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని, ఆవిష్కరణలు వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. క్రీడల ద్వారా నూతన ఆవిష్కరణలకు పదును పెట్టాలని కోరారు. గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీ రాందాస్పల్లి సమీపంలోని ఏవీఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో రుద్రసంధాన్ 2 కే 25 సందర్భంగా జాతీయ స్థాయి సాంకేతిక, క్రీడా పోటీలను కళాశాల చైర్మన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగా కళాశాలలో కొత్తగా నిర్మించిన క్రికెట్ మైదానాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి పోటీ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు, ఆవిష్కరణలు వెలికి తీయటానికి అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు చదువులు ఎంత ప్రాముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. చదువులో సగభాగం క్రీడలు చేసుకోవాలన్నారు. క్రీడలు ఆడటం వల్ల అనేక రుగ్మతలు తొలగిపోతాయన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి పెంపొందిచుకోటానికి ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను కేవలం చదువులకే కాకుండా అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రతి యేటా స్కాలర్షిప్స్ అందచేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం కళాశాల సెక్రటరీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ పోటీలలో పాల్గొనటానికి వచ్చిన వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి నైపుణ్యాలను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ... తమ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న వివిధ సదుపాయాలు, ప్రపంచస్థాయిలో పోటీ పడే విధంగా వున్న శిక్షణ గురించి వివరించారు. అలాగే రెండువేలకి పైగా విద్యార్థులు పాల్గొంటున్న ఈ పోటీలలో అందరికి సకల సదుపాయాలు కళాశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ఆవిష్కరణలు, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.అబ్దుల్ నబి, ఏఓ డా.సుధీర్ రెడ్డి, కన్వీనర్ డా.సురేష్, కో– కన్వీనర్లు డా.జయరాం, డా. రమేష్ బాబు, కోఆర్డినేటర్లు డా.మధు, డా.హరిబాబు, వివిధ విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# వినియోగదారుల హక్కుల సంస్థ హైదరాబాద్ కమిటీలో కొత్త నియామకాలు




హైదరాబాద్ /నగర నిజం : వినియోగదారుల హక్కుల సంస్థ తాజా నియామకాల్లో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన పలువురు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు తాంద్ర ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా పోల్కంపల్లి మధుబాబు, జాయింట్ సెక్రటరీగా కుంపటి జగదీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అబ్దుల్లి నసీర్ నియమితులయ్యారు. వీరి నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ దేవానంద్, కూకట్పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దేవేందర్ పాల్గొని, నూతనంగా నియమితులైన సభ్యులకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

**ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల డీన్ ఎం వి రామారావు**





మొయినాబాద్ ,మార్చ్ 6 , (నగరనిజం): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల డీన్ ఎం వి రామారావు ఇటీవలే దొంతనపల్లిలో 9వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూ లో గల ఎన్టీఆర్ విద్యాసంస్థలు గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ బ్రౌన్ మెడల్ సాధించిన విద్యార్థి విద్యార్థులకు పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో వారిని అభినందించి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కళాశాల పాఠశాల డీన్ ఎమ్ వి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు విద్యార్థులు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు దృఢంగా ఉంటారని వెల్లడించారు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు అన్ని రంగాలలో చదువుతోపాటు క్రీడల్లో సైతం ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు మెడల్స్ సాధించిన విద్యార్థులు జోషిని పెర్ల్ దేదీప్య ప్రపోల్ ప్రజ్వల్ శివాని ఆశ్రిత రోహన్ వీర విక్రమ్ లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ ఎస్ జె రెడ్డి వైస్ ప్రిన్సిపల్ నరసింహ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా విడం సాయి కిషోర్ ఏకగ్రీవ ఎన్నిక



సంస్థాన్ నారాయణపూర్/నగరనిజం: సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో విడం సాయి కిషోర్ నేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాయి కిషోర్ మాట్లాడుతూ పద్మశాలి యువజన సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, యువతకు మార్గదర్శకంగా నిలిచి, సమాజ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. తనకు మద్దతు ఇచ్చి అధ్యక్షుడిగా ఎన్నుకున్న పద్మశాలి కుల బంధువులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం నాయకులు, సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# రుచికరమైన హలీంకి కేంద్రంగా వనస్థలిపురంలోని తాజ్ మటన్ అండ్ చికెన్ హలీం సెంటర్




వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం రైతు బజార్ రోడ్డు లోని జిహెచ్ఎంసి పార్క్ ఎదురుగా ప్రొప్రైటర్లు మొహమ్మద్ తాహిర్ ఖురేషి, మొహమ్మద్ ఆజాం ఖురేషి నేతృత్వంలో ఏర్పాటు చేసిన తాజ్ చికెన్ అండ్ మటన్ సెంటర్ లో రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మొహమ్మద్ ఆజామ్ ఖురేషి మాట్లాడుతూ మా వద్ద రుచికరమైన చికెన్ అండ్ మటన్ హలీం సుచి శుభ్రతతో అనుభవజ్ఞులైన చెఫ్స్ తో స్వచ్ఛమైన నెయ్యితో కాజు, పిస్తా మిశ్రమాలతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేస్తున్న రుచికరమైన హలీంను అందజేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం కొత్తగా మటన్ హలీం ప్రారంభించామని దానికి కూడా ఆ అల్లా దయవల్ల విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఒక కిలోమీటర్ పరిధిలోపు ఉచిత హోమ్ డెలివరీ చేస్తామని అన్నారు. అలాగే మా వద్ద ఫ్రెష్ చికెన్ మటన్ లభిస్తాయని అన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలు మా రుచిని ఆస్వాదించాలని కోరారు. అలాగే ఇది ఎంతో ఆరోగ్యకరమైన వంటకం అని శరీరానికి ఎంతో బలమని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 9030843679 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తామని, మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అహనా స్పెషల్ చికెన్ హలీం సెంటర్‌లో రుచికరమైన హలీం లభ్యం




గడ్డి అన్నారం/నగర నిజం : దిల్సుఖ్నగర్ గడ్డి అన్నారంలోని శివగంగ థియేటర్ పక్కన రంజాన్ సందర్భంగా ప్రొప్రైటర్ షేక్ అత్తా ఉల్లా నేతృత్వంలో ఏర్పాటు చేసిన అహనా స్పెషల్ చికెన్ హలీం సెంటర్ లో రుచికరమైన హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ షేక్ అత్తా ఉల్లామాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన చికెన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. గత 18 సంవత్సరాల నుండి ఈ హలిమ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు రుచికరమైన ఆరోగ్యకరమైన చికెన్ హలీం ను విక్రయిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9849207443 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తామని, మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# విశ్వధరణి గ్రూప్ ఎండి. సీఈవో సిహెచ్.యాదగిరి నేతృత్వంలో

**న్యూ వెంచర్స్ బీబీనగర్, షామీర్పేట్ ,కడ్తాల్ ,మేడ్చల్, అడ్డాకుల, ప్రాంతాల బ్రోచర్ విడుదల**








హైదరాబాద్/నాగోల్ /నగరనిజం: విశ్వధరిణి గ్రూప్ ఎండీ సీఈవో సిహెచ్ యాదగిరి నేతృత్వంలో బీబీనగర్, షామీర్పేట్, కడ్తాల్, మేడ్చల్, అడ్డాకుల ప్రాంతాల్లో నూతన వెంచర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు నాగోల్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఎస్వీఎం గ్రాండ్ హోటల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ లక్ష్మీపురం వేణుగోపాల్, విశ్వధరిణి గ్రూప్ డైరెక్టర్లు, వ్యాపార భాగస్వాములు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కొత్త వెంచర్ల గురించి వివరాలను తెలియజేశారు.

### రియల్ ఎస్టేట్ - భవిష్యత్తు పెట్టుబడి, సురక్షితమైన జీవనం

ఈ సందర్భంగా పలువురు రియల్ ఎస్టేట్ నిపుణులు మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇంత వేగంగా మారుతున్న మార్కెట్‌లో సరైన సమయంలో పెట్టుబడి పెట్టడం లాభదాయకమని అభిప్రాయపడ్డారు.ప్లాట్లు కొనుగోలు చేసిన కస్టమర్లు ఆ కంపెనీని, తనకు ఆ అవకాశాన్ని కల్పించిన వ్యక్తిని ఎప్పటికీ మర్చిపోలేరని, ఎందుకంటే వారి జీవితంలో ఒక నూతన వెలుగును అందించారని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేపట్టడంలో వచ్చే సవాళ్లు, వ్యాపారంలో నమ్మకమే ముఖ్యమని, విశ్వవర్ధిని గ్రూప్ ఈ రంగంలో సాహసం చేసి ముందుకు వెళ్తున్న తీరును అభినందించారు.

### మోటివేషనల్ స్పీకర్ స్పందన

మోటివేషనల్ స్పీకర్ లక్ష్మీపురం వేణుగోపాల్ మాట్లాడుతూ, “పట్టుదల, నమ్మకం, కృషి ఉంటే పది సంవత్సరాల్లో కోటీశ్వరులు కావచ్చు. భూమి మనది కాదు, కానీ మన జీవితం సురక్షితంగా ఉండాలంటే ఒక ప్లాటు తప్పనిసరి. మన జీవితాన్ని మనం అందంగా డిజైన్ చేసుకోవాలి. వ్యాపారాన్ని విజయవంతంగా చేయాలంటే మనం ముందుగా మన మీద నమ్మకం పెంచుకోవాలి. ధనవంతులను చూసి ఈర్ష్య పడకుండా, వారు సాధించిన విజయాలను అధ్యయనం చేయాలి” అని హితవు పలికారు.అలాగే, “రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ దగ్గర ఒక బలమైన టీమ్ ఉండేలా చూసుకోవాలి. కస్టమర్లకు తమ సొంత ఇంటి ప్రాముఖ్యత గురించి వివరించి, వారికి సరైన ఆస్తి ఎంపికలో మార్గదర్శకత్వం అందిస్తే, వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతుంది” అని అన్నారు.

### రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి భవిష్యత్ విజయానికి మార్గం

ప్రస్తుత పరిస్థితుల్లో భూస్థిరాస్తి రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో, మంచి రిటర్న్స్ ఆశించే పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్‌ను ఆసక్తిగా పరిశీలిస్తున్నారు.రెసిడెన్షియల్ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టడం మంచి ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ రేట్లకు లభించే ప్రాంతాలు, భవిష్యత్తులో మెరుగైన అభివృద్ధిని సాధిస్తాయని, దీని ద్వారా పెట్టుబడి దిగుబడి ఎక్కువగా వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వధరిణి గ్రూప్ ప్రతినిధులు, వ్యాపార భాగస్వాములు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, పలువురు ప్రముఖులు పాల్గొని, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్న అవకాశాలను చర్చించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE